ఆదమరిస్తే అంతే!



దాచారంలో రోడ్డు పక్కన ప్రమాదకరంగా బావి



అనంతారం ప్రధాన రహదారి పక్కన

- మండలంలో రోడ్ల వెంట ప్రమాదకరంగా బావులు
- గతంలో ప్రమాదాలు జరిగినా పట్టించుకోని అధికారులు
- రక్షణ గోడలు నిర్మించాలని విజ్ఞప్తి

ఇల్లంతకుంట: మండలంలోని పలుగ్రామాల్లో రోడ్ల పక్కనే వ్యవసాయ బావులు ప్రమాదరకంగా మారాయి. రక్షణ గోడలు నిర్మించకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇల్లంతకుంట, అనంతారం, జంగారెడ్డి పల్లె, పెద్ద లింగాపూర్, దాచారం, తదితర గ్రామాల రోడ్ల వెంటే ప్రమాదకరంగా బావులు ఉన్నాయి. రెండునెలల క్రితం ఎంపీడీవో శశికళ రోడ్లపక్కనే ప్రమాదకరంగా ఉన్న బావులకు రోక్షణ గోడలు నిర్మించాలని నోటీసులు ఇచ్చినా ఫలితం లేదు. ఈనెల 6న పెద్దలింగాపూర్ గ్రామ శివారులో ఉన్న రోడ్డుపక్కన బావిలో అదే గ్రామానికి చెందిన యువకుడు ద్విచక్రవాహనంతో సహా పడి మృతిచెందాడు. వాహనదారులు ఆదమరిచి వాహనాలు నడిపితే ప్రమాదాలబారిన పడే అవకాశముందని పలువురు వాపోతున్నారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వెంటనే రోడ్ల వెంట ఉన్న వ్యవసాయ బావులకు రక్షణ గోడలు నిర్మించి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నోటీసులు ఇచ్చాం

మండలంలోని పలు గ్రామాల్లో బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీల ద్వారా రైతులకు నోటీసులు కూడా ఇచ్చాం. ప్రమాదాలు జరగకుండా వెంటనే బావులు చుట్టూ రక్షణ గోడలు నిర్మించుకోవాలి.

– శశికళ, ఎంపీడీవో, ఇల్లంతకుంట

రక్షణ గోడలు నిర్మించాలి



మండలంలోని పలు గ్రామాలో రోడ్లవెంట ప్రమాదకరంగా ఉన్న బావులకు రక్షణ గోడలు నిర్మించాలి. గతంలో అధికారులకు కూడా విన్నవించాం. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలి.

– అమ్ముల అశోక్, పెద్ద లింగాపూర్

క్లుప్తంగా

ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్ష



ముస్తాబాద్: ఎస్సీ వర్గీకరణ చేపట్టేవరకు పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం రిలే నిరసన దీక్షలు ప్రారంభించారు. పదకొండు శాతం మాదిగ, మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు వర్తింపజేయాలన్నారు. గ్రూప్ నియమకాల్లో వెంటనే రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని నియమకాలను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. ఇక్కడ నాయకులు సుంచు మల్లయ్య, నల్ల బుచ్చయ్య, మాదూరి కిషన్, బట్టు నర్సింలు, నల్ల రాజు, సుంచు చంద్రం, జహంగీర్, సుంచు బాబు తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం వెంటనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ అన్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రెండోరోజు నిరసన దీక్ష చేశారు. ఇక్కడ మండల అధ్యక్షుడు సోమారపు శరవింద్, మండల ప్రధాన కార్యదర్శి బక్కి నర్సయ్య, ఉపాధ్యక్షుడు బొడ్డు దేవయ్య, పట్టణ అధ్యక్షుడు కనక రాజు, నాయకులు శ్రీనివాస్, దేవదాస్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

తంగళ్లపల్లి: మండలంలోని రామచంద్రాపూర్ గ్రామ రైతులు ఆదివారం మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు కేటీఆర్ జిల్లెల్ల పర్యటనలో ఉన్నపుడు రైతులంతా సాగునీటి ఇబ్బందులు తెలిపామని, స్పందించిన కేటీఆర్ నీటిపారుదల శాఖ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించడంతో సాగునీరు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు పొన్నాల చక్రపాణి, కట్కూరి ప్రభాకర్, యాదగిరి, బత్తుల మహేశ్, గడ్డం మధుసూదన్ రెడ్డి, సందీప్ రెడ్డి, బాలయ్య, బాలమల్లు, పొన్నాల సురేశ్, మల్లయ్య, బర్ల రాజయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చందుర్తి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని నిరసిస్తూ మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో దహనం చేశారు. ఇక్కడ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఏనుగుల శ్రీనివాస్, దప్పుల అశోక్, మాజీ వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, దుమ్ము అంజయ్య, పెగ్గర్ల రమేశ్‌రావు, మాదాసు ప్రసాద్, కొమ్ము రమేశ్, ఎండి ఇస్మాయిల్, పులి మనోహర్, ముద్రకోలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బోరు ధ్వంసం



క్లాంపులు విప్పేయడంతో కుంగిన బోరు

తంగళ్లపల్లి: మండలంలోని బస్వాపూర్‌లో రైతు మహేశ్‌కు చెందిన బోరును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శనివారం రాత్రి బోరు క్లాంపులు విప్పేయడంతో కుంగిపోయింది. దీనిపై రైతు మహేశ్ మాట్లాడుతూ ఎవరో కావాలనే బోరుక్లాంపులు విప్పి వేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

అనారోగ్యంతో కూలీ మృతి

ముస్తాబాద్: మండలకేంద్రానికి చెందిన వరద రాజయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. అద్దె ఇంట్లో రాజయ్య, భార్య పద్మతో కలిసి ఉంటున్నాడు. వీరికి సంతానం లేదు. వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వీరికి సొంత ఇల్లు లేదు. రాజయ్య మృతితో భార్య పద్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు తెలిపారు.

కాలువ పనులు పూర్తిచేయాలి

ఇల్లంతకుంట: ఎల్ఎం 6 కాలువ పనులు పూర్తి చేయాలని పెద్దలింగాపూర్‌లో 14 రోజులుగా రైతులు రిలే నిరాహార దీక్ష చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. రెండు కిలోమీటర్లు కాలువ పనులు మిగిలిపోయాయని, పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, కాలువ పనులు పూర్తయితే తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, మండలాల్లోని 9,500 ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమస్యను సీఎం రేవంతరెడ్డి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు, జిల్లా కమిటీ సభ్యుడు గన్నారం నర్సయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుంకె రవిశంకర్

బోయినపల్లి: మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రవిశంకర్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, నాయకులు బూర్గుల నందయ్య, గుంటి శంకర్, మమ్మద్ అజ్జు, డాక్టర్ రమేశ్, నల్లగొండ అనిల్, రాజారామ్, కట్ట గోవర్దన్, గురిజాల కోటి, బత్తిని కమల్, మోతె ఎల్లారెడ్డి, మ్యాకల మహేశ్ తదితరులు ఉన్నారు.



ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట: మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అన్ని కులసంఘాల పెద్దలు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం శివారులో ఆదివారం రాత్రి ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 15 వాహనాలకు జరిమానాలు విధించారు. ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బోయినపల్లి: మండలంలోని నర్సింగాపూర్ హైస్కూల్‌లో 1999–2000లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రోజంతా ఆనందంగా గడిపారు. నక్క శివప్రసాద్, చెంచు ఎల్లారెడ్డి, కూస రాజేందర్, అంజిరెడ్డి, వేణు, సురేశ్, సతీశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని బందనకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2004–05లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాలలో జరిగింది. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు వెంకటరమణ, రాజ్‌బహదూర్, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు కార్తీక్, ప్రవీణ్, నాగరాజు , స్వామి, మహేశ్, ప్రవీణ్, భవిత, మమత, సు నీత, శ్యామల,రేష్మా, దేవవ్వ, తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లి: నర్సింగాపూర్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు



ముస్తాబాద్ : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఎస్సైకి ఫిర్యాదు



ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తంగళ్లపల్లి: మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దహనం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఎస్సై రామ్మోహన్‌కు కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. రాజన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తే కేసులు నమోదు చేసిన పోలీసులు కాంగ్రెస్ నాయకులు చేస్తే ఎందుకు స్పందించడం లేదన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్, జక్కుల నాగరాజు, నేరెళ్ల సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచులు కొయ్యడ రమేశ్, అంకారపు రవీందర్, మాజీ ఎంపీటీసీలు కుంటయ్య, అంతయ్య, నాయకులు సురభి నవీన్‌రావు, రాజు, గుండు ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు బాబాయి చెరువు తండా, రంగంపేట గ్రామాల్లోని అడవుల్లో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. స్థానికలు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా బీట్ అధికారి కిరణ్ మంటలనార్పివేశారు.

కాంగ్రెస్ నేత ముందస్తు అరెస్టు

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు జాలుగం ప్రవీణ్‌ను సిరిసిల్ల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ నేతలు, కాంగ్రెస్ నేతలు ఇరువైపులా రాజకీయ సవాళ్లు చేసుకుంటూ.. ఆదివారం బహిరంగ చర్చకు పిలుపునిచ్చారు. ఈక్రమంలోనే ప్రవీణ్ ఆదివారం సిరిసిల్లకు చేరుకోగా అతనిని ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ సీఐ కే. కృష్ణ తెలిపారు.

బైక్ ఢీకొని వృద్ధురాలికి గాయాలు

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ప్రధాన రహదారి రామాలయం సమీపంలో ఆదివారం రాత్రి బైక్ ఢీకొని ఓ వృద్ధురాలికి తీవ్రగాయాలయ్యాయి. మండలకేంద్రానికి చెందిన ఎడ్ల విజయ (60)ను గుర్తు తెలియని బైక్ ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ శివారులో సింగసముద్రం సాగునీటి కాలువలు గడ్డి, చెత్తతో నిండిపోయాయి. దీంతో సాగునీరు వెళ్లడం కష్టంగా మారింది. ఈ విషయంపై పలుమార్లు ఆయకట్టు రైతులు నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. ఫలితంగా గండ్లుపడి సాగునీరు వృథాగా వెళ్తోంది. చివరి ఆయకట్టు తడవడం ఇబ్బందిగా మారింది. వెంటనే అధికారులు స్పందించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : భాస్కర్‌రెడ్డి
నీటిపారుదల శాఖ ఏఈఈ, ఎల్లారెడ్డిపేట: సెల్ నంబర్: 913 323 4930

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం



సిరిసిల్లటౌన్ : అంబేడ్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్లటౌన్/వేములవాడ అర్బన్/కోనరావుపేట/తంగళ్లపల్లి/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/బోయినపల్లి/చందుర్తి/గంభీరావుపేట/ఇల్లంతకుంట/వీర్నపల్లి/రుద్రంగి: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మలను ఆదివారం కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేడ్కర చౌరస్తా, వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని తెలంగాణ చౌక్‌వద్ద ముస్తాబాద్, కోనరావుపేట, గంభీరావుపేట, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్లపల్లి, చందుర్తి, వీర్నపల్లి, రుద్రంగి మండలాల్లో కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానించే రీతిలో మాట్లాడిన జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేస్తే తప్పేంటన్నారు. తిప్పాపూర్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని రైతు చర్చా మండలి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోలిపెల్లి భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాదు పద్మారెడ్డి, కోశాధికారిగా చందుపట్ల బాపురెడ్డి, రైటర్‌గా మద్దుల బాలకిషన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా 15మందిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

కంప్రెషర్ పట్టివేత

ముస్తాబాద్: మండలకేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కంప్రెషర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. కంప్రెషర్‌లో వినియోగించే జిలెటిన్ స్టిక్స్‌కు ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకువచ్చారన్నారు. తనిఖీల్లో కంప్రెషర్‌లో ఉన్న స్టిక్స్‌ను స్వాధీనం చేసుకుని, వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సీపీఎం నాయకుల బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీగా వెళ్తున్న సీపీఎం నాయకులు

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ఎస్ఎఫ్ఐ, భవన నిర్మాణ, గ్రామ పంచాయతీ, హమాలీ కార్మికులు జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి సీపీఎం నాయకులు బైక్ ర్యాలీగా వెళ్లారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తరలివెళ్లారు. సీపీఎం పార్టి రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీకి స్వాగతం పలికారు.

బీజేపీలో చేరిక

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన లింగాయతుల(బలిజ) సంఘం అధ్యక్షుడు చిట్టి సోంకుమార్ ఆదివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోంకుమార్ పార్టీలో చేరగా, సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బావుసాయిపేట రైతువేదిక



అధ్వానంగా మరుగుదొడ్డి

రైతువేదికలో వసతులేవీ ?



కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేటలో రైతువేదిక నిర్మించినప్పుడు మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించారు. వాటిపైన ట్యాంకు ఏర్పాటు చేసినా నీరు మాత్రం నింపడం లేదు. మరుగుదొడ్ల పక్కన నిర్మించిన సెప్టిక్ ట్యాంక్ పైకప్పును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లడంతో ట్యాంక్ మట్టితో కూరుకుపోతుంది. మరుగుదొడ్లకు బిగించిన తలుపులు ఊడిపోతున్నాయి. రైతువేదికలో మహిళా ఏఈవోలు పనిచేస్తుండగా వివిధ అవసరాల నిమిత్తం మహిళా రైతులు వస్తుంటారు. మరుగుదొడ్లు, మూత్రశాలల్లో నీటి వసతి లేక ఇబ్బంది పడుతున్నారు.

సాగునీరందక ఎండుతున్న పంటలు

వీర్నపల్లి: మల్కపేట రిజర్వాయర్ నుంచి మద్దిమల్ల రాయిని చెరువులోకి వెళ్లే పైప్‌లైన్ పనులను ఎందుకు నిలిపివేశారని మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరీశ్ అన్నారు. తొమ్మిదోప్యాకేజీ పనులు పూర్తికాకపోవడంతో పొలాలకు సాగునీరందక పంట లు ఎండుతున్నాయన్నారు.